## గోదావరి ఎక్స్‌ప్రెస్ గోదావరి స్టేషనులో ఆగదు.
## రాజమండ్రి స్టేషన్ రాగానే నా కళ్ళు నాన్నగారి కోసం వెదికేయి!

ఆయన వచ్చిన జాడలేదు. నా మనసదోలా అయ్యింది. నేను వస్తానని తెలిసి.... ఆయన రాకపోవడం ఆశ్చర్యంగా వుంది. బహుశ ఆయన ఊళ్ళోగాని లేరా?

సూట్‌కేసు తీసుకొని గుమ్మం వైపు వచ్చేను.

"అమ్మాయిగోరూ!"

ఆ గొంతు గుర్తుపట్టి ఆనందంతో చూసేను.

శీను!

నేనుగుర్తుపట్టలేనంతగామారిపోయేడు!

ఈ రెండేళ్ళలో ఇంత మార్పా!

తోటకూరకాడలా ఎదిగిన వాడి శరీరం కండపట్టి బలంగా తయారయ్యింది. మూతి మీద మీసం బాగా నలబడింది.

ఆ కళ్ళు మాత్రం అలాగే మిల మిల లాడుతూ, చురుగ్గా పలుకరిస్తున్నాయి.

"అదేంటమ్మాయిగోరూ! నన్ను గుర్తుపట్ట లేదంటేండీ!" అన్నాడు నవ్వుతూ.

ఆ గొంతులో మగతనపు జీరలు!

నేను గుర్తుపట్టినట్లుగా చిరునవ్వు నవ్వి "నాన్నగారు రాలేదా?" అన్నాను.

వాడు "నన్ను పంపించేరండి. రాండి!" అంటూ నా చేతిలో సూట్‌కేస్ అందుకుని ముందుకి నడిచేడు.

నేను వాడి వెనుక నడుస్తోంటే సన్నగా చిన్న పిల్లలా వున్నాను. వయసు వాడిలో తెచ్చిన మార్పుల్ని చూస్తేచాలా ఆశ్చర్యంగా వుంది.

ఆ రోజు—

అంటే సరిగ్గా పదిహేనేళ్ళ క్రితం నాన్నగారు బజారునుండి ఇంటికి తిరిగొచ్చేరు. ఆయన వెనుకనే నిలబడి వున్న అయిదేళ్ళ కుర్రాడిమీద పడింది నా దృష్టి!

అప్పటికి నాకు తొమ్మిదేళ్ళు!


పాల బుగ్గలతో, వాటిమీద ఏడ్చినందు వల్ల కట్టిన చారికలతో అమాయకంగా ముద్దుగా వున్న వాణ్ణి చూస్తే ముచ్చటేసింది.

"ఎవరు నాన్నా?" అన్నాను ఆసక్తిగా నాన్నగారి పంచె పట్టుకొని.

"ఎవరో పాపం, తప్పి పోయేడమ్మా. తల్లిదండ్రి పేర్లు చెప్పలేక పోతున్నాడు. వాడి పేరు మాత్రం శీనట. ఎవరో గూండా వెధవ వాణ్ణి ఎత్తుకు పోవాలని చూస్తుంటే. జనం తమాషాగా చూస్తారుగాని పట్టించుకోరే! నేను పోలీస్ స్టేషన్లో రిపోర్టిచ్చి మన యింటికి తీసుకొచ్చేను!" అన్నారు.

నాకు చాలా సంతోషమేసింది.

'శీను చాలా ముద్దుగా వున్నాడు. వాడితో ఆడుకోవచ్చు' అనుకున్నాను.




శీను నాకిప్పుడు బాగా అలవాటయిపోయేడు!

ఉండటానికి నాకు ఇద్దరు తమ్ముళ్ళున్నా మాకెప్పుడు పడనే పడదు.

"ఇలారా!" అంటూ వాణ్ణి దగ్గరికి పిలిచేను.

వాడు భయపడుతున్నట్లుగా అలాగే నిలబడిపోయి పెద్ద పెద్ద కళ్ళతో నా వేపు వింతగా చూసేడు.

ఇంతలోకి అమ్మ వచ్చింది.

ఆమె చూపులు శీనువైపు చురుగ్గా చూసేయి!

"ఎవరీ సంత!" అంది చిరాగ్గా.

నాన్నకి-నాకు కూడ తెలుసు!—అమ్మ అంతా వినే అడుగుతుందని.

నాన్న తిరిగి క్లుప్తంగా చెప్పేరు!

"అయితేమాత్రం! ఇదేమన్నా సత్రమా! లేక అనాధాశ్రమమా! అడ్డమయిన వాళ్ళని నెత్తినెక్కించుకోడానికి! ఆ పోలీస్ స్టేషన్లోనే తగలెట్టి రాక పోయేరూ!" అంది కఠినంగా.

"వాడికిపాపం పోలీసులుఅంటే భయంలాగుంది! ఒక్కలాఏడుస్తున్నాడు.అందుకే నాతో తీసుకొచ్చేను. రేపోమాపో వాళ్ళ వాళ్ళొచ్చి తీసుకు పోతార్లే తాయారూ!" అన్నారు నాన్న సర్ది చెబుతూ.

కాని అమ్మ ముఖంలో మాత్రం ప్రసన్నత లేదు! చిర్రుబుర్రులాడుతూ లోపలికెళ్ళి పోయింది.

కాని నాన్నగారన్నట్లుగా శీను కోసం నెల రోజులయినా ఎవరూ రానేలేదు. ఈ లోపున నాన్నగారు అమ్మపోరు పడలేక వాడికి ఫొటో ఒకటి తీయించి పేపర్లో కూడ వేయించేరు! కాని ఫలితం శూన్యం!

అమ్మ చూడకుండా ఇంట్లో వున్న తినుబండారాలు వాడికి పెట్టేదాన్ని! ఇద్దరం కలిసి దొడ్లో ఆడుకునే వాళ్ళం!

శీనుని ఏదో ఒకరోజు వాళ్ళ వాళ్ళు వచ్చి అకస్మాత్తుగా తీసుకెళ్ళి పోతారనే బాధ నన్ను భయపెట్టసాగింది.

అమ్మ మాత్రం వాణ్ణి ఒక పని కుర్రా


గట్టుతెగని గోదారి
మన్నెం శారద

డిగా చూడటం ప్రారంభించింది. నాన్న చెప్పినా వినకుండా వాడికి మాతో పాటు డైనింగ్ టేబుల్ మీద భోజనం పెట్టకుండా వేరుగా క్రింద పెట్టేది. వాడికొక జర్మన్ సిల్వర్ కంచం, గ్లాసు ఏర్పాటయ్యాయి. వాడి పడక సామాను గదిలో.

నా మనసు ఉసూరు మనేది!

"వాడెవరి పిల్లాడో! వాళ్ళింట్లో వుంటే ఎంత దర్జాగా వుండేవాడో" అనుకుంటే నా మనసు చేదు తిన్నట్లయి పోయేది!

అయితే అమ్మకు చెప్పగల ధైర్యం ఇటు నాకు గాని నాన్నకు గాని లేనేలేదు!

వాణ్ణి నాతో పాటు బడికి తీసుకెళ్ళాలని, చదివించాలని-నాకు ఎన్నెన్నో కోరిక లుండేవి!

కాని ఇవన్నీ అమలు పరచలేని అర్ప కపుటాలోచనలే!

నేను స్కూలు నుండి వచ్చేసరికి పప్పు రుబ్బుతూనో-బజారుకి సరుకులకి పరి గెత్తుతూనో కన్పించే శీనుని చూస్తే నాకు చెప్పలేని బాధ కల్గేది!

ఎంత అలసట లోనయినా నన్ను చూడగానే వాడి ముఖం సంతోషంతో వికసించేది!

"వచ్చేశావా అక్కయ్యా!" అనేవాడు ఆనందంతో.

నా గదికి స్వయంగా కాఫీ, టిఫిన్ మోసుకొచ్చేవాడు. ఈ లోపున మా తమ్ముళ్ళు బూటు సరిగ్గా పాలిష్ చెయ్య లేదనో, సాక్సు వుతక లేదనో గట్టిగా రంకెలు వేసేవాళ్ళు! దాంతో వాడు బెదరి పోయేవాడు!



రావమ్మ చెల్లి! దీపావళీ! ఇవె అందు కోవమ్మ మా స్నేహ భావనలను

చిత్రం—పోపూరి రమాదేవి, తిమ్మ సముద్రం

అలా శీను నా అభీష్టానికి వ్యతిరేకంగా మా యింట్లో పని కుర్రవాడిగా మిగిలి పోయేడు.

ఒక రోజు నేను స్కూలు నుండి రాగానే శీను కన్పించలేదు.


"శీనూ!" అంటూ కేకపెట్టేను.

బదులుగా వాడి గొంతు విన్పించలేదు!

"అస్తమానూ వాడితో ఏవున్నాయి రాచకార్యాలు!" అంటూ అమ్మ గొంతు ఖంగు మంది.

నేను బదులు చెప్పలేదు.

కాళ్ళు చేతులూ కడుక్కొని కాఫీ కప్పు తీసుకొని డాబా మీదకి నడిచేను. అక్కడ పిట్టగోడ మూలగా మోకాళ్ళ మీద తల పెట్టుకొని కూర్చున్న శీను!




"శీను ఏడుస్తున్నాడా!"

నా హృదయం బాధతో రెప రెప లాడింది.

"శీనూ!" అన్నాను ఆర్తిగా గబ గబా నేను కూడ వాడి దగ్గర మోకాళ్ళ మీద కూర్చుని.

వాడు తల యెత్తలేదు.

నేను బలంగా వాడి చేతులు గుంజేను వాడికి తల యెత్తక తప్పలేదు!

బాగా ఏడ్వటం వల్ల వాడి కళ్ళు ఎర్ర బడి వుబ్బేయి.

"ఎందుకురా ఏడుస్తున్నావు! ఏం జరిగింది!" అన్నాను ఆత్రుతగా.

"ఏం జరగలేదక్క.....అమ్మాయి గోరూ!" అన్నాడు తడబడుతూ.

నేను వాడి వైపు నిశితంగా చూసి "ఏంటి క్రొత్తగా పిలుస్తున్నావు!" అన్నాను ఆశ్చర్యంగా.

వాడు జవాబు చెప్పలేనట్లు తల దించు కున్నాడు.

"మాట్లాడవేం రా!" అంటూ రెట్టించేను.

"నేనెలాయినా పని కుర్రాణ్ణిగా, అలా పిలుస్తేనే బాగుంటది!" అలా జవాబు చెబుతున్నప్పుడు ఎంత ఆపుకుందామన్నా ఆగని వెచ్చని కన్నీళ్ళు వాడి చెంపల మీదుగా జారిపోయేయి.

నాకు సంగతి అర్థమయ్యింది ఇది అమ్మ పనే! నాకళ్ళు కూడ చెమర్చేయి.

"నేను....నిన్ను....పని వాడిలా చూసేనా!" అన్నాను బాధగా. వాడు లేదన్నట్లు తల తిప్పేడు.

"మరి..మరి...ఎందుకురా ఏడుస్తావు!"


"ఏమీ తెలీటం లేదండి. ఏడుపొచ్చే స్తన్నది!" అన్నాడు అమాయికంగా. మళ్ళీ ఏడుస్తూ.

నేను వాడి కన్నీళ్ళు తుడిచేను. వాడి చెంపల మీద ముద్దుపెట్టుకున్నాను.

శీను నావేపు ఆశ్చర్యంగా చూసేడు.

తర్వాత వాడి చూపులు బెదరి మెట్ల వేపు తారట్లాడేయి.

"శీనూ, నువ్వు నన్నెలా పిలిచినా ఫర్వాలేదు. అక్క అన్నా, అమ్మా అన్నా అమ్మాయిగారన్నా....ఏదో ఒక పిలుపు! కాని నువ్వు నాకు అన్నీరా! నా కింత




"కన్నా ఎలా చెప్పాలో తెలీటం లేదు!" అన్నాను ఆవేశంగా. అప్పటికి నైన్త్ క్లాసు చదువుతున్నాను. మా అనుబంధానికి అంత కంటే ఏం పేరు పెట్టాలో నాకే తెలిని వయసు. ఇంక శీనుకి ఏమర్థమవుతుంది!

అలా ఆరోజు నుండి వాడికి అమ్మాయి గారయి పోయేను. నేను పెద్దయ్యే కొలది అమ్మ నేను శీనుతో చనువుగా మాట్లాడడం అసలు హర్షించ లేక పోయేది. కాని అమ్మ పనిలో వున్నప్పుడు, బయటకెళ్ళినప్పుడు-రోజులో కొంత భాగం శీనుతో కాలక్షేపం చేస్తేనేగానితృప్తి వుండేది కాదు నాకు.

అలాంటి శీను యిప్పుడు వయసులో నా కన్నా పెద్దవాడిలా తయారయి సూట్ కేసు తీసుకొని ప్లాట్ఫామ్మీద హుందాగా అడుగులేస్తూ నడుస్తుంటే నా కదోలా వుంది.

ఇది వరకయితే చనువుగా వాడి చెవి మెలేసో, నెత్తి మీద మొట్టో పలుకరించేదాన్ని.

"డాక్టరు బాబుగారు రాలేదేటండీ?" అన్నాడు వాడు వెనక్కి తిరిగి నవ్వుతూ.

"లేదురా. ఆయనకి పనివుంది!" అన్నాను మెల్లిగా.

శీను మరింకేం ప్రశ్నించలేదు.

డిక్కీలో సూట్ కేస్ పెట్టి 'ఎక్కండి' అన్నాడు.

నేను వెనుక సీట్లో కూర్చున్నాను

శీను కారు చాల స్టడీగా డ్రైవ్ చేస్తున్నాడు వాడి నేర్పుకి సంతోష పడ్డాను.

శీను చాల తెలివయినవాడు. చదివిస్తే ఎంతగా రాణించేవాడో! అనుకున్నాను మనసులో.

"ఏంటండీ అలా వున్నారు?" అన్నాడు వెనక్కి తిరిగి చూడకుండానే వాడు.

"ఎలా వున్నాను?" అన్నానునవ్వుతూ.

"ఏంటో దిగులుగా, ఏదో పోగొట్టుకున్నట్టు?" అన్నాడు నామనసు కనిపెట్టేసినట్లు.

"ఏం లేదురా! నువ్వు చాల పెద్దవాడివయిపోయేవ్!" అన్నాను మాటమారుస్తూ.

"దానికేంకట్టపడాలేంటండీ!" అన్నాడు శీను నవ్వుతూ. కారు యింటి ముందాగింది.

నేను కారు దిగుతుంటే మెల్లిగా అన్నాడు శీను




"మీరుఊరికే యిదయిపోకండి. నాన్నగోరికి కాస్త బాగాలేదు!" అని నేను నిర్విణ్ణురాలయినట్లు వాడి వేపుచూసేను.

"ఈ మజ్జనే కాస్త గుండెనొప్పొచ్చి తగ్గింది అయ్యగారికి. కాస్త ఇస్రాంతి తీసుకోమన్నారు డాక్టర్లు."

నేను గబ గబా లోనికి నడిచేను.

నన్ను చూడగానే అమ్మ పెద్ద పెద్ద శోకాలు పెడుతూ బయట కొచ్చింది.

"మన కొంప మునిగిందే తల్లీ! మీ నాన్న చావు బ్రతుకుల్లో వున్నారే! మరో సారి వస్తే మనకి దక్కరన్నారేమ్మా!" అంటూ

నేను గబుక్కున అమ్మ నోరుమూసి, "ఊరుకోమ్మా!" అన్నాను అనునయంగా.

శీను అమ్మ వేపు అసహనంగా చూసి "రోజూ యిదే వరస అమ్మాయిగోరూ!"

ఆయన్ని గాభరా పెట్టొద్దంటే యినరు అమ్మగోరు. అన్నాడు చిరాగ్గా.

అమ్మ వాడి వేపు కోపంగా చూసి "నీకేం తెల్సురా కూలి వెధవా! ఈ యిల్లు కాకపోతే మరో కొంపకి చక్కాపోతావ్! ఇంటి యజమాని మంచమెక్కి మేమేడుస్తుంటే నీకు సరదాగానే వుంటుంది!" అంది.

శీను ముఖం ముకుళించుకు పోయింది.

ఏ పరిస్థితులూ అమ్మ నోటిని, బుద్ధిని మార్చలేక పోయినందుకు బాధ పడుతూ మెల్లిగా నాన్నగారి గదిలోకి వెళ్ళేను

ఎంతో కృశించి మంచానికిఅంటుకు పోయిన నాన్న గారిని చూడగానే దుఃఖం తన్నుకొచ్చింది నాకు. అయినా నిగ్రహించుకొని "ఎలా వుంది నాన్నా!" అన్నాను ఆప్యాయంగా.

ఆయన నాచేతిని తన చేతిలోకి తీసుకొని "అల్లుడు గారు రాలేదమ్మా!" అన్నారు.

"లేదు నాన్నా, నాకే ఎందుకో మిమ్మల్ని చూడాలనిపించి వచ్చేసాను!" అన్నాను.

"వాళ్ళు.... అదే మీ ఆయన,అత్తగారూ యిష్టపడి పంపించేరా తల్లీ!" నాన్న గారి కళ్ళలో ఏదో సందేహం.

నా పెళ్ళయిన దగ్గర్నుంచీ, కట్న

'అమ్మగారేదో బాధలో అన్న మాట లకి లెక్క చేసుకోకండి!'

వాడి ఊరడింపుకి నాకు నవ్వొచ్చింది.

నాన్న దినవారాలు గడిచేయి. మా అత్తగారింటి వేపు ఎవరూ రాలేదు।

అంత కర్తృత్వమేమిటో నాకు అర్థం కాలేదు। కనీసం ఆయన కూడ।

తమ్ముళ్ళు తిరిగి వెళ్ళిపోయారు.

శీను నా దగ్గర కూర్చొని మెల్లిగా ఏవో కబుర్లు చెబుతున్నాడు.

అమ్మ సుడిగాలిలా వచ్చిందక్కడికి!

"వీణ్ణి చూసుకొని కదూ, పచ్చని సంసారం వదిలేసుకొని ఇక్కడ మకాం వేసేవ్! ఆయన ఈ సంగతి తెలిసేకక్క లేకా, మింగలేక తక్కున చచ్చి వూరు కున్నాడు. కుక్కని సింహాసనం ఎక్కిస్తే అదక్కడ కూర్చుంటుందా! బంగారం లాంటి డాక్టరు మొగుడికన్నా.... ఈ వెధవ "

"అమ్మా!" అంటూ గట్టిగా అరిచేను.

"ఏం రోడ్డెక్కి నన్నుకూడ బయటకి నెట్టుతావా? ఈ యింట్లో ఈ రోజు నుండి మీరయినా వుండండి, నేనన్నా వుంటాను. లేదా.... ఈ రోజే మీ ఎదుటే ఉరి పోసుకు చస్తాను." అమ్మ పూనకం వచ్చిన దానిలా ఊగుతూ గదిలో కెళ్ళింది.

నాకు తెలుసు—ఆమె ఎదుటి వాళ్ళని చంపడానికే ఆ డైలాగు వాడుతుందని. పుట్టిన దగ్గర్నుండీ ఆమెని గమనిస్తూనే వున్నాను. ఎప్పుడూ కన్న తల్లిగా లాలించి ఆప్యాయంగా మాట్లాడి ఎరుగదు. ఎప్పుడూ గుండెని గాయం చేసే బాకుల్లాంటిమాటలే! కేవలం తప్పని సరిగా నవమాసాలు మోసినందుకే ఆమెని 'అమ్మా' అని పిలవాలి!

"నువ్వెందుకుచచ్చిపోతావులే అమ్మా! ఆ పని నేను చేస్తాను!" అని మెట్లు దిగేను.

శీను నా వెంట పడ్డాడు. 'అమ్మాయి గోరూ!" అంటూ.

నేను వినిపించుకోకుండా గోదావరి బ్రిడ్జి మీదకు వచ్చేసేను. గోదావరి నిండుగా ఇసుక ఒడ్లను రాసుకుంటూ ప్రవహిస్తుంది. కళ్ళు మూసుకొని ఆ తల్లి ఒడిలో తల దాచుకోవాలని ఆరాట పడ్డ నా శరీరాన్ని ఆదిమిపట్టి ఆపేయి రెండు చేతులు.

కోపంగా కళ్ళు తెరిచాను.

ఎదురుగా శీను!

"నన్నాపకు శీనూ! నువ్వింటికెళ్ళు!" అన్నాను తీవ్రంగా. నా ఆవేశానికి శీను చలించలేదు. తన చేతులు వెనక్కి తీసు కోలేదు.

ఇంకా గట్టిగా వాటితో నన్ను బంధించి "మీకు మతి పోయిందా!" అన్నాడు కోపంగా.

"అవును. పోయింది. ఈ ప్రపంచం లో నా కెవరూ లేరు. చచ్చి పోవడ మొక్కటే నాకు మార్గం!" అన్నాను అతని చేతులు విదిలించుకొంటూ.

శీను తన పట్టు వదల్లేదు.

"మీరు సచ్చి పోనక్కర్లేదు. మీకన్నీ వున్నాయి ఆ సంగతి చెప్పాలనే మీతో మాటాడ్డానికొస్తే.... పెద్దమ్మగోరు అంతా సెడ కొట్టేరు. ముందిటు రండి!" అంటూ నన్ను చేతులు పట్టుకొని గుంజి యివతలకి తీసుకొచ్చి పేవ్‌మెంటు మీద కూర్చో బెట్టేడు నేను నిరాసక్తంగా కూర్చున్నాను.

ఒకటి, అర బస్సులు అప్పుడప్పుడు బ్రిడ్జిమీద నుండి వెళ్తున్నాయి.

సంజెరంగులో గోదావరి ఎర్రబడు తోంది.

బ్రిడ్జిమీద దీపాలు వెలిగేయి. తూర్పున ఆకాశం నల్లబడుతోంది.

"ఇయ్యి తీసుకోండి"

శీను అందించిన కాగితాలు అందుకొని చూసేను.

అందులో ఒకటి నాన్న నాపేరున అయిదులక్షలకి రాసిన చెక్, మరొకటి నాకు వ్రాసిన వుత్తరం.

అమ్మా! నువ్వెందు కొచ్చేవో శీను చెప్పేక అర్థమయ్యింది. నీకడుపులో ఇంత గరళం పెట్టుకొని తిరగడం నేను చూసి సహించలేను. తల్లీ! అందుకే పొలం ఈ ఊళ్ళో యిల్లూ అమ్మి ఆడబ్బు నీ పేర వ్రాస్తున్నాను. నువ్వు లక్షణంగా తిరిగెళ్ళి కాపురం చేసుకో! ఇందులో నీతప్పు గాని బాధ్యత గాని లేదు! మన వివాహ వ్యవస్థే అలా వుంది. తమ్ముళ్ళకి అన్యాయం జరుగుతుందని బాధపడకు. వాళ్ళు మగ పిల్లలు. రెక్కల కష్టం మీదనయినా బ్రతగ్గలరు. నీ పెళ్ళి అంత ఘనంగా జరిపించింది—నువ్వు నీభర్తకి కాకుండా మోడులా బ్రతకడానికి కాదు. కాబట్టి ఈ చెక్ తీసుకొని నువ్వు వెంటనే అత్త గారింటికి వెళ్ళు నేను ఎన్ని రోజులు బ్రతుకుతానో నాకే తెలియదు. మీఅమ్మకి తెలిస్తే చాలా అల్లరి. నీకు అన్నీ శీనే. వాడి మాట విను.—


ఇట్లు,
మీ నాన్న.

ఆ ఉత్తరం చదివి దుఃఖం పొంగు కొచ్చింది.

శీను వేపు తిరిగి "ఎంత పని చేశావ్! నాన్నకు చెప్పొద్దన్నానుగా!" అన్నాను ఆవేదనగా.

శీను తలదించుకొన్నాడు. "సెప్పకుండా ఎలా వుండగలనండీ! మీరేడుస్తూ వుంటే మాకు ఎట్టా బాగుంటది! అందుకే అయ్య గారి కన్నీసెప్పేసేను ఆయన ఈ రెండూ నాకిచ్చి మీకు నాలుగు రోజులాగి యిమ్మన్నారు. కాని యిట్టా జరుగుద్దను కోలేదు కాని ఆయనకి తెలుసేమో-తను సచ్చి పోతానని!" అన్నాడు బాధగా.

"శీనూ!" అన్నాను ఆవేశంగా.



చెంపల్ని తుడిచింది.

నేను విభ్రమంగాతలయెత్తి చూసేను.

వాడు తడబడినట్లు వెనకడుగేసి "నెమిం చండి. మీరేడుస్తుంటే సూళ్ళేకపోయేను!" అన్నాడు తప్పు చేసినట్లు.

నేను నవ్వడానికి ప్రయత్నించేను.

కొంగుతో ముఖం తుడుచుకొని "క్షమించడానికి నువ్వేం తప్పు చేయ లేదురా? తోటి మనిషిగా నా బాధని పంచు కోడానికి సిద్ధ పడ్డావ్!" అన్నాను.

'కాని ... కం....'

"దానికి కనిపించేది మన శరీరాలే కాని....మనసులు కాదు!" అన్నాను.

"ఇంతకీ తమరెందు కంత బాధ పడ్తున్నారు!"

"నాన్నగారికి చెప్పవుగా!"

"ఊహూ!"

"నేనింక ఆ యింటికి వెళ్ళదలచుకో లేదు!"

నా జవాబుకి వాడు ఉలిక్కిపడ్డాడు.

"వాళ్ళకి కావాల్సింది డబ్బు! నన్ను ప్రేమించి ఆదరించే హృదయం అక్కడ ఎవరికీ లేదు! వాళ్ళ గొంతెమ్మ కోరికలకి అంతులేదు. నాన్న ఒప్పుకున్న దానికన్నా ఎక్కువే యిచ్చేరు. అయినా వాళ్ళ ఆశలు పెరుగుతూనే వున్నాయి. ఆయనకి ఈ స్టేట్‌లో పెద్ద కార్డియాలజిస్టు నని పించు కోవాలనే కోరిక వుంది. ఆ కోరికలో తప్పులేదు. తప్పల్లా తన అంతస్తు మామ గారి పునాది మీద పెరగాలన్నదే! హాస్పి టల్ కయ్యే ఖర్చు నాన్నగారి నడిగి తెమ్మని పంపించేడు. ఈ పరిస్థితిలో

## అమ్మ-కొమ్మ

జీవితం రహదారి పైకి
విస్తరించిన తరుశాఖా!
ఏలనమ్మా నీ మోమున
ఇంకా దర్పపు దరహాసరేఖ?




చివురుటాకుల వడిని
చిరునవ్వు దొంతరల
పూలపాపలు విరిసి
నీ మనసు నలరించి
ఎండకూ వానకూ
నీడు ఎదలో ఒదిగి
నీ కన్న ప్రేమలో
నింపాదిగా ఎదిగి
తోడు దొరికిన తేటి
తేనె విందుల తోటి
తాము ఫలవంతమై
తరలిపోయిన వేళ

ఏలనమ్మా నీ మోమున
ఇంకా దర్పపు దరహాసరేఖ?
చిత్తుగా ఓడిపోలేదన్న మాట
విత్తువై విస్తరిస్తావు మరో చోట!

—'మీరా'

నాన్న గారిని అడగటం మానవత్వమవు తుందా! మిగతా యిద్దరి తమ్ముళ్ళ భవి ష్యత్తు ఏమవ్వాలి! వాళ్ళు చదువులు అర్థాంత రంగా ఆగి యిళ్ళకొస్తే నేను చూసి




సహించగలనా?" అన్నాను నిస్పృహగా.

"ఎంత కావాలంటమ్మా!"

"అయిదులక్షలకి తక్కువయితే ఆ గడప త్రొక్కొద్దన్నారు!"

శీను కళ్ళు ఆశ్చర్యంతో వెడల్పయ్యేయి.

"అయిదులక్షలే?" అన్నాడు.

నేను వాడివేపు అదోలా చూసి "ఈ సంగతులు నాన్న గారికి చెప్పకు!" అన్నాను.

వాడు జవాబు చెప్పలేనట్లు నావైపు జాలిగా చూసేడు.

* * *

నాన్నగారి మరణం నా పట్ల అశనిపాత మయ్యింది. రెండు రోజుల క్రితం ఆయనకి మళ్ళీ విపరీతంగా గుండె పోటు హెచ్చు స్థాయిలో వచ్చేసింది.

డాక్టర్ని పిలిచేలోపునే ఆయన ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.

నా గుండె మొద్దుబారి పోయింది. ఏడుపు కూడ రావడంలేదు. తమ్ముళ్ళిద్దరూ వూళ్ళనుండి వచ్చేరు. జరగాల్సిన తతంగమంతా శీను చేతులమీదే జరుగు తోంది.

నీళ్ళురాని కళ్ళతో,నా గదిలో గంటలు గంటలు కూర్చుంటున్నాను.

పలుకరింపులకి వచ్చినప్పుడల్లా అమ్మ గొంతు తారాస్థాయిలో వినబడుతోంది.

శోకాలు పెడుతూ "ఆ మహారాజు అప్పుడే పోయేవాడు కాదమ్మా. అదిగో. ఆ మహాతల్లి సంసారం వదులుకొని ఇక్కడ తిష్టవేసేక....బెంగతో కుళ్ళి కుళ్ళి చచ్చిపోయేడు! నా పసుపుకుంకుమ రాల్చేసిందమ్మా!"

అమ్మమాటలు నాకు చిత్రంగా నవ్వు తెప్పించేయి కష్టాలొచ్చినప్పుడు తల్లి మనసు కూడ ఇంత పాషాణంగా మారి పోతుంది కాబోలు! లేకపోతే.... నాన్న గారు నాకు మాత్రం కావాల్సిన వారు కాదా! ఆయన్ని నేను చంపుకుంటానా! అసలు నాన్నగారికి నేనొచ్చిన సంగతి తెలియనే తెలియదు.

"బాధపడుతున్నారా?" శీను వెనుకే వచ్చి నిలబడ్డాడు.

"ఎందుకు?" అన్నాను విరక్తిగా.

కానుకల విషయంలో. పెట్టుపోతల విషయంలో వాళ్ళు పెడ్తోన్న అవడి నాన్నకి తెలుసు। అందుకే నన్నింత సవ్యంగా పంపిస్తారా అని ఆయనకు సందేహం।

"వాళ్ళు పంపకుండా నేనెందుకొస్తాను నాన్నా! స్వయంగా ఆయనే నన్ను రైలెక్కించేరు" అన్నాను నవ్వుతూ.

"నాకు తెలుసమ్మా. నువ్వు తొందర పడే మనిషివి కాదు।" అన్నారాయన నమ్మకంగా.


నేను వచ్చి ఆర్నెల్లు దాటుతోంది.

అసలు నేను వచ్చిన పని బయట పెట్టడానికి నాకు నోరు రావడంలేదు.నాన్న గారి స్థితి, యింటి పరిస్థితులు నా నోరు నొక్కేసాయి। అయినా ఏ ముఖం పెట్టుకొని అడగాలి।

ఆలోచిస్తూ డాబా మీద నిలబడ్డాను.

శీను మెల్లిగా వచ్చేడు.

"ఇయిగోనండీ" అంటూ నేను తెమ్మన్న అప్లికేషన్‌ఫారమ్. పోస్టల్ ఆర్డరూ, మిగతా చిల్లరా నా చేతి కందించేడు.




వాటిని నేను అందుకొంటుంటే మెల్లిగా అడిగేడు "తమరు ఉజ్జోగం సేస్తారాండీ।" అంటూ.

నేను నవ్వి "అసలు రావాలిగా।" అన్నాను.

వాడు నవ్వలేదు.

"అయితే పెద్దయ్యగోరి అనుమానం నిజమేనన్న మాట।" అన్నాడు నా వంక సందేహంగా చూస్తూ.

"ఏమన్నారు?" అడిగేను.

"అదే. రోజూ పెద్దమ్మగోరు నాన్నగారి దగ్గర కానా గోల సేస్తన్నారండీ. తమరు తిరిగి కాపరానికి ఎళ్ళటం లేదని। అక్కడేదో గొడవెట్టుకొచ్చేసారని విన్న నేను అయ్యగోరి కాళ్ళు పడుతుంటే.... అయ్యగోరు నాకు సెప్పేరండి।" అంటూ ఆగేడు వాడు.

"ఏమని?"

"మెల్లిగా మీ దగ్గర అసలు సంగతి కనుక్కోమని। మీ బాధ నాకు సెప్పరాండి।" శ్రీను ఎంతో ఆత్మీయంగా అడుగుతోంటే చలించి పోయేను నేను.

మాట్లాడ లేనట్లు తల దించుకొన్నాను.

నా కళ్ళ నుండి జారిపడుతోన్న నీటి బిందువుల్లో రగిలే బాధకి వాడు చలించి పోయేడు

"అమ్మాయిగోరు।" అన్నాడు ఆవేశంగా.

అనుకోని విధంగా వాడి చెయ్యి నా

మా ఖాతాదారులకు,
శ్రేయోభిలాషులకు
"దీపావళి" శుభాకాంక్షలతో
దివ్యదీపావళికి రంగు రంగుల ఫోటోలు
అన్ని రకముల కలర్ మరియు
బ్లాక్ & వైట్
ఫోటో ప్రింటింగ్ & ప్రాసెసింగులకు
శ్రీ విజయా స్టూడియో
(కలర్ లాబ్ ఎటాచ్డ్)
ఏలూరు రోడ్ సెంటర్, గవర్నరుపేట,
విజయవాడ — 520 002.
ఫోన్: 63774

దీపావళి శుభాకాంక్షలతో...
అక్టోబర్ 25 విడుదల!
మంచి నవలలు చదవాలనే పాఠకులు ఎంచుకునేవి...
*'కళాప్రపూర్ణ' లత
వైతరణీ తీరంలో... రూ.15/-
జీవన సర్వస్వం డబ్బే అనుకున్న అతనికి చివరకు మిగిలిందేమిటి?
*వాసిరెడ్డి సీతాదేవి
అర్చన..........రూ. 15/-
దగా పడిన ఓ స్త్రీ కన్నీరు-అతనిలో ఆశయ జ్వాలల్ని ఎలా రగిల్చింది?
ఆరతీ మూర్తి
*ప్రేమ బంధీ.......రూ.15/-
ప్రేమ, జీవితం, ఆశయాల తులనాత్మక, సంచలనాత్మక రచన.
*కథా స్రవంతి.....రూ. 8/-
గురజాడ, శ్రీపాద, చలం, మల్లాది మొ॥వారి ఆణిముత్యాల్లాంటి ఆరు కథలు.
(అ.ర.సం. గుంటూరు జిల్లా శాఖ ప్రచురణ)
కురుమద్దాలి విజయలక్ష్మి
అమ్మాయి! ఓ అమ్మాయి... రూ. 15/-
వలచిన వాడొకడు! వల విసిరిన వాడొకడు!
ఆమె వరించిందెవర్ని?
ఆర్డరుతోపాటు అడ్వాన్సు తప్పనిసరిగా పంపాలి!
గౌతమి పబ్లికేషన్స్ అరండల్ పేట, గుంటూరు-522 002.

శీను ఆశ్చర్యంగా నా కళ్ళలోకి చూసేడు.

నా తండ్రి చావుకు కారణమైన ఆ ఇంటికి వెళ్ళలేనురా! నన్నెక్కడికయినా నువ్వు తీసుకెళ్ళిపోరా!" అన్నాను ఏడుస్తూ.

వాడు నిర్లిప్తంగా నవ్వేడు.

"మిమ్మల్ని సూసుకోటం నాకు బరువైన పనికాదు. కాని నాన్నగోరి ఆత్మ.... ఈ పెపంచం....యియ్యన్నీ మీకు తెలియనియ్యి కాదు! అందుకే తమరు అత్తగారింటికి పదండి. నేను రాత్రిగోదావెక్స్‌ప్రెస్‌కి టిక్కెట్టు తీస్తాను." అన్నాడు.

నేనెంత పొరబాటుగా మాట్లాడేనో అర్థమయి తల దించుకున్నాను. లేచి వాణ్ణి అనుసరించేను.

బండి బయల్దేరటానికి సిద్ధమౌతుంటే ఏదో తెలియని ఆరాటంతో వాడి కళ్ళలోకి చూసేను.

వాడి కళ్ళనిండా నీళ్ళు!

"నువ్వుకూడా నాతో వచ్చెయ్యరా! అమ్మ ఎలాగూ నిన్నింక రానివ్వదు. నేను ఆయనకి చెప్పి నీకేదైనా ఉద్యోగం ఏర్పాటు చేస్తాను." అన్నాను.

వాడు నవ్వేడు.

"వద్దమ్మా! అక్కడ మాత్రం ఇదే మాట అనరని నమ్మకం ఏంటి? నన్నేమన్నా పర్లేదు. తమరి కాపురం కూలిపోకూడదు! తమరు సల్లని గోదారి తల్లిలా సాగిపోండి. మీ సంసారాన్ని పండించుకోండి! మీ బతుకు వరద గోదారి కాకూడదు!" అన్నాడు నా చేతికి పళ్ళు అందిస్తూ.

వాడికి తిరిగి యివ్వటానికి నా దగ్గర ఏమీ లేదు!


పళ్ళు తీసుకుంటూ వాడి చేతులు గట్టిగా పట్టుకొని "శీనూ!" అన్నాను. రెండు కన్నీటి బొట్లు జారి వాడి చేతులు మీద పడ్డాయి.

రైలు మమ్మల్ని విడదీయటం యిష్టం లేనట్లు అతి భారంగా ముందుకి సాగుతోంది.

*　　*　　*　　*

ఆయన కలలు ఫలించేయి!

హాస్పిటల్ ఇండియాలోనే గొప్పదిగా



కన్ను చెదర మిలమిలమని
మిన్నులలము చుక్క నవ్వులో
కాకరపువ్వులూ
—ఫోటో: ఎం.వి.యస్., మద్దిపాడు

పేరు తెచ్చుకొంది డాక్టర్ రఘునాధరావు అంటే హార్ట్ ఆపరేషన్స్‌లో దిట్ట అనిపించుకున్నారు.

నా కొడుకులిద్దరూకూడ మెడిసనే చేసి ఫారిన్ వెళ్ళి వచ్చి తండ్రికి సహాయపడుతున్నారు.

ఆ హాస్పిటల్ చూసుకొన్నప్పుడు ఆ ముగ్గురి కళ్ళలో ప్రజ్వరిల్లుతోన్న వెలుగుని చూస్తే నాకు చెప్పలేని అసహ్యం వేస్తుంది.

"డాడీ, ఇదంతా మీ చలవ!" అని పిల్లలు తండ్రిని పొగుడుతున్నప్పుడు ఆయన నా వైపు క్రీగంట చూస్తారు.

ఆ కళ్ళలో ఆరాధన నాకు ముళ్ళలా గుచ్చుకుంటుంది.

"కాదు, ఇదంతా మీ మమ్మీ దయ!" అంటారు నవ్వుతూ. ఆ మాటలకి నాకు విరగబడి నవ్వాలనిపిస్తుంది.

నా నవ్వుని మరోలా భావించుకుని సంతృప్తి పడతారాయన. నా చేతులు పట్టుకొని "నీ మేలు మరచిపోలేను డియర్!" అంటారు ప్రేమగా.

మళ్ళీ నాలో తన్నుకొస్తుంది నవ్వు!

నా చేతులు రిక్తహస్తాలని- ఏ రోజు అయితే డబ్బు తెమ్మని నన్ను పుట్టింటికి వత్తిడిచేసి పంపేసేరో- ఆ రోజు నుండే నేను ఆయనకు ఏమీ కానని- నా తండ్రి చచ్చిపోయినప్పుడే నా మనసు విరిగిపోయిందని- ఒకే కప్పుక్రింద గత ముప్పయ్యేళ్ళుగా భార్యా భర్తలుగా బ్రతుకుతున్న మేము ఎవరికెవరం ఏమీ కామనే నిజం చెబితే ఆయనేమవుతారు!

ఎన్నో గుండెలు మరమ్మత్తు చేసిన ఆయన గుండె ఈ నిజం భరించగలదా!

గుండెలో లావాలా పొంగుతున్న అసంతృప్తిని అణచుకొని గట్టుదాటకుండా గుట్టుగా బ్రతుకుతోన్న ఈ దేశపు అనేక మంది స్త్రీలలో నేనూ ఒకర్తిని! ఆ అసంతృప్తే వెల్లువై బయట కురికితే ఈ దేశమే మునిగిపోదూ!

ముప్పయ్యేళ్ళ క్రితం రైల్వేస్టేషన్లో నాకు పళ్ళు అందించిన శీను చేతుల్లోనే నా హృదయాన్ని పెట్టేసేనన్న సంగతి నాకు మాత్రమే తెలిసిన నిజం!

మా అనుబంధానికి ఎవరేం పేరుపెట్టి పిలిచినా అది నాకు చాలా అనవసరమైన విషయం.